epaper.eenadu.net

# రక్తదానం.. రోగులకు ప్రాణాధారం



డా.ఎవిటా ఫెర్నాండెజ్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న అలీమ్ బేగ్ తదితరులు

**అబిడ్స్, న్యూస్ టుడే:** తలసీమియా సికిల్ సెల్ సొసైటీ, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. అబిడ్స్‌లోని ఫెర్నాండెజ్ ఫౌండేషన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అసోసియేట్ డైరెక్టర్ డా.తేజస్విని ఖుష్నూర్ మాట్లాడుతూ.. రక్తదానం చేసిన ప్రతి యూనిట్ రక్తం అవసరంలో ఉన్న రోగులకు ప్రాణాధారంగా ఉపయోగపడుతుందన్నారు. తలసీమియా సికిల్ సెల్ సొసైటీ సంయుక్త కార్యదర్శి అలీమ్ బేగ్ మాట్లాడుతూ.. దీర్ఘకాలిక రక్త రుగ్మతలు ఉన్నవారికి నిరంతరం రక్తమార్పిడి అవసరమని, ఇలాంటి గొప్ప కార్యక్రమంలో ఫెర్నాండెజ్ ఫౌండేషన్ భాగస్వామి కావడం గర్వకారణమన్నారు. ఫౌండేషన్ చైర్మన్ డా.ఎవిటా ఫెర్నాండెజ్ తదితరులు పాల్గొన్నారు.

Date : 10/01/2025 EditionName : TELANGANA ( HYDERABAD ) PageNo : 03